ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 085 ఆదివారం 11-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

ఉమ్మడి వరంగల్ విచ్ఛిన్నానికి 10 ఏళ్లు..

అశాస్త్రీయ విభజన నష్టాలపై.. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ధ్వజం



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రక నేపథ్యం కలిగిన మహా నగరమైన ఉమ్మడి వరంగల్‌ను ముందస్తు ప్రణాళి కలు,శాస్త్రీయ పద్ధతులు లేకుండా అశాస్త్రీయంగా విభజించి నేటికి పదేళ్లు పూర్త యిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ మరియు వివిధ ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో నగరంలో నిరసన ర్యాలీ చేపట్టి కెసిఆర్ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ,ఈ పదేళ్ల కాలంలో జరిగిన నష్టాలను వివరంగా ఎండగట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపా లనా వికేంద్రీకరణ పేరుతో చేసిన తుగ్లక్ నిర్ణయాల వల్ల ఉ మ్మడి వరంగల్ జిల్లా అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకే భౌగోళిక ప్రాంతంగా, ఒకే సంస్కృతిగా కలిసి ఉ న్న వరంగల్ ను వేర్వేరు జిల్లాలుగా విడగొట్టడం ప్రపంచంలోనే ఎక్కడా లేని విచిత్రమైన, అత్యంత దారుణమైన చర్య అని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన జిల్లాల విభజన ఎంత అశాస్త్రీయంగా, అనాలోచితం గా సాగిందో చెప్పడానికి తెలంగాణ సిద్ధాంతకర్త, గౌరవనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జిల్లా నామకరణమే ఒక పెద్ద ఉదాహరణ అని దుయ్య బట్టారు.జయశంకర్ సార్ పుట్టింది ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామం. భౌగోళికంగా ఈ గ్రామం ప్రస్తుతం హనుమకొండ/వరంగల్ జిల్లా పరిధిలోకి వస్తుంది. కానీ, సార్ పుట్టిన ఊరును, ఆయన జీవితాంతం గడిపిన వరంగల్ ప్రాంతాన్ని వదిలేసి,ఎక్కడో ఉన్న భూపాల పల్లి జిల్లాకు జయశంకర్ పేరు పెట్టడం గత పాలకుల చారిత్రక తప్పిదానికి, అనాలోచిత వైఖరికి నిదర్శనమని మండి పడ్డారు. మహానుభావుల పేరు పెట్టడాన్ని తాము స్వాగతి స్తామని, కానీ వారు పుట్టి పెరిగిన గడ్డకు ఆ గుర్తింపు ఇవ్వకుండా వేరే ప్రాంతాలకు పేర్లు మార్చడం ద్వారా వరంగల్ చారిత్రక వారస త్వాన్ని, సార్ సెంటిమెంట్‌ను కూడా అవహేళన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే ప్రజలు, ఒకే నగరంలో ఉంటూ రెండు వేర్వేరు జిల్లాల పరిపా లన కిందకు రావడం వల్ల సామాన్య జనం నిత్యం నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వరంగల్ వ్యాపార, పారిశ్రామిక కేంద్రంగా ఉంటే, హనుమకొండ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాల యాల హబ్‌గా ఉండేది. కానీ ఈ విభజన వల్ల ఒకే నగరంలో రెండు కలెక్టరేట్లు, రెండు ఎస్పీ ఆఫీసులు పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళంలోకి నెట్టారు. రేషన్ కార్డులు, రెవెన్యూ రికార్డులు, భూముల రిజిస్ట్రేషన్లు, కుల ధ్రువీకరణ పత్రాల వంటి చిన్న చిన్న అవసరాల కోసం ప్రజలు ఏ జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లాలో, ఏ అధికారిని కలవాలో తెలియక పదేళ్లుగా తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని దుయ్య బట్టారు. కొత్త జిల్లాల ఏర్పాటు కు అవసరమైన మౌలిక వసతులు కల్పించకుండా, ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయకుండా పాలనను పూర్తిగా స్తంభంపజేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాగా ఉన్నప్పుడు ఇక్కడి స్థానిక యువతకు జోనల్, జిల్లా స్థాయి ఉద్యోగ నియామకాల్లో పెద్ద ఎత్తున అవకాశాలు ఉండేవి. కానీ అనాలోచితంగా జిల్లాను ఆరు ముక్కలు చేయడం వల్ల స్థానికత వివాదాలు తలెత్తి, ఉద్యోగుల సర్దుబాటు సక్రమం గా లేక వేలాది మంది యువతీ యువకులు నష్టపోయారు. కొత్త జిల్లాల ప్రకారం కేటాయింపులు జరగడంతో వరంగల్ నగర యువతకు రావాల్సిన ఉద్యోగ అవకాశాలు హరించుకుపో యాయి. పారిశ్రామిక రంగంలో ఒక్క కొత్త భారీ పరిశ్రమ కూడా రాకపోగా, ఉన్న ఉపాధి వనరులు దెబ్బతిని నిరుద్యోగం తాండవిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరంగల్ సెంట్రల్ జైలును కూల్చివేసి, 24 అంతస్తులతో, 2000 పడకలతో దేశంలోనే అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కడతామని గత బీఆర్ఎస్ పాలకులు గొప్పలు చెప్పుకున్నారని, కానీ పదేళ్లు గడుస్తున్నా ఆ నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. కేవలం శంకుస్థాపనలు, కాంట్రాక్టుల కోసమే కాలయా పన చేశారని దుయ్యబట్టారు. ప్రస్తుతం మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, నిధులు కేటాయించి, రాబోయే రోజుల్లో యుద్ధప్రాతి పదికన ఈ వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణా న్ని పూర్తి చేసి, అధునాతన వైద్య పరికరాలు, సిబ్బందిని అందుబాటులోకి తెచ్చేందుకు రాత్రింబవళ్లు పనులు జరిగేలా ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. గత పాలకులు పెండింగ్‌లో పెట్టిన హాస్పిట ల్‌ను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసే బాధ్యతను మన ప్రభుత్వమే భుజాన వేసుకుం దని స్పష్టం చేశారు.ఈ అశాస్త్రీయ విభజన వల్ల వరంగల్ అస్తిత్వానికి, ఇక్కడి ప్రజల భవిష్యత్తుకు జరిగిన ద్రోహాన్ని, నష్టాన్ని సరిదిద్దాల్సిన చారిత్రక బాధ్యత నేడు మనం దరిపై ఉందని ఇనగాల వెంకట్రా మ్ రెడ్డి పిలుపునిచ్చారు.



దేవీ నవరాత్రుల్లో శివానందలహరి ప్రవచనం

భక్తులు పాల్గొనాలని కోరిన గట్టు నారాయణ గురుజీ, కర్నె హరిబాబు



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని మంథని పట్టణంలోని తుమ్మచెరువు కట్ట వీధిలో గల శ్రీ జానకీరామ కల్యాణ వేదికలో ఈ నెల 11 నుంచి 19వ తేదీ వరకు శ్రీ శివానందలహరి ప్రవచనాలు నిర్వహించనున్నట్లు శ్రీ సీతారామ సేవాసదన వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురుజీ, అధ్యక్షులు కే వి ఎల్ ఎన్ హరిబాబు తెలిపారు. బ్రహ్మశ్రీ గట్టు వామనమూర్తి గుంజపాడుగు ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రవచనాలు కొనసాగుతాయని వారు తెలిపారు. శివానందలహరిలోని ఆధ్యాత్మిక సందేశాలు, భక్తి తత్వాన్ని వివరించే ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవచనాలను వినాలని నిర్వాహకులు కొల్లారపు శ్రీనివాస్ కోరారు. శ్రీ సీతారామ సేవా సదన్, మంథని అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో గోల్ హనుమాన్ ఆలయం వద్ద శనివారం ఘనంగా జాగృతి జిల్లా అధ్యక్షులు పట్టూరి తిరుపతి గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపారు బతుకమ్మ పండగ పురస్కరించుకొని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు మహిళలు ఎంతో సంబరంగా ఆటపాటలతో కోలాటాలతో ఉల్లాసంగాహొహొఆడుతు పాడుతు సంబరాలు జరుపుకున్నారని జాగృతి పట్టూరి తిరుపతి తెలిపారు ఈ కార్యక్రమంలో గోల్ హనుమాన్ పరిసర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



రంగసాయిపేటలో ఘనంగా బతుకమ్మ ప్రారంభం





ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలో గల రంగసాయిపేటలో మేరవాడ శివాలయంలో రంగనాయక ఆలయంలో మొదటిరోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి తీరు ఒక పువ్వులతో బతుకమ్మలను అలంకరించి ఇంటి నుండి బతుకమ్మలతో మహిళలు బయలుదేరి శివాలయానికి చేరుకొని బతుకమ్మల పాటలతో ఆటపాటలాడుతూ ఆలయంలో బతుకమ్మ పాటలతో మారుమోగింది వేలాదిమంది భక్తులు హాజరయ్యారు

క్రీడా రంగానికి రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దపీట

సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సీఎం రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తూ భారీ నిధులు కేటాయించి క్రీడారంగాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సుల్తానాబాద్ 6వ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు, సీజన్-2 ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఏషియన్ క్రీడల్లో రాణించిన ఆర్చరీ క్రీడాకారిణి చికితను ఆదర్శంగా తీసుకొని క్రీడాకారులు ముందుకెళ్లాలని సూచించారు. చికిత రెండు గోల్డ్ మెడలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులుతీసుకువచ్చారని, గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి చికిత దేశానికే ఆదర్శంగా నిలిచారని స్పష్టం చేశారు. క్రీడలను ప్రోత్సహించేందుకు యువనేత బకం సాయికిరణ్ యాదవ్ సుల్తానాబాద్ ప్రీమియం లీగ్ను నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు.

యువత చెడు మార్గంలో నడవకుండా ఉండేందుకు క్రికెట్ పోటీలు ఎంతోదోహదంచేస్తాయన్నారు. సుల్తానాబాద్ క్రీడా రంగానికి పుట్టినిల్లని, యువత గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. గెలుపు కోసం నిరంతరం చేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు యువత ను ప్రోత్సహించేందుకు సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నాయని, పెద్దపల్లి నియోజకవర్గ స్థాయిలో పది టీములు నమోదు చేసుకొని, క్రికెట్ పోటీలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లు బిరుదు రాధాకృష్ణ, నుగిళ్ల మల్లయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, సింగిలివిండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజా రాజేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, పన్నాల రాములు, దేశెట్టి సందీప్ , కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



పెరిగిన భూముల రిజిస్ట్రేషన్లు.. రేవంత్ రెడ్డి సమర్థతకు ఈ లెక్కలే నిదర్శనం : మంత్రి పొంగులేటి

(హైదరాబాద్)

భూముల అంశంపై రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు ఏమాత్రం నమ్మలేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్రంలో గతేడాదితో పోలిస్తే ఆస్తుల రిజిస్ట్రేషన్లు గణనీయంగా పెరిగాయని, బీఆర్ఎస్ అవాస్తవ ప్రచారాన్ని ప్రజలే తిప్పికొట్టారనడానికి ఈ లెక్కలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వివరాలు వెల్లడించారు.

21.75 శాతం పెరిగిన ఆదాయం.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గణనీయంగా పెరగడం, రిజిస్ట్రేషన్ల సంఖ్య గత ఏడాది కంటే అధికంగా నమోదు కావడమే రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతమైన పరిపాలనకు నిదర్శనమని మంత్రి తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు బాగా పెరిగాయని చెప్పారు. ముఖ్యంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 21.75 శాతం వృద్ధిని సాధించిందని వెల్లడించారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూ అక్రమాలను ప్రభుత్వం నిగ్గు తేలుస్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, ప్రజలకు ఎలాంటి వివాదాలు లేని భూములను అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని చెప్పడానికి ఈ గణాంకాలే రుజువని ఆయన అభిప్రాయపడ్డారు.


బాలికల హక్కుల పరిరక్షణకు సమాజం సన్నద్ధం కావాలి

2లో

అక్టోబర్ 11.. అంతర్జాతీయ బాలికా దినోత్సవం

బాలికల హక్కుల పరిరక్షణకు సమాజం సన్నద్ధం కావాలి

అక్టోబర్ 11.. అంతర్జాతీయ బాలికా దినోత్సవం



అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించ బడుతోంది. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది. కెనడా మహిళామంత్రి రోనా అంబ్రోస్ ఈ తీర్మానాన్ని స్పాన్సర్ చేసింది; 2011, డిసెంబరు 19న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 2012, అక్టోబరు 11న తొలి అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఆమోదించే తీర్మానానికి ఓట్లు వేయగా, అధికారికంగా బాలికా దినోత్సవం గుర్తించబడిందిని తీర్మానం పేర్కొంది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్, 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది. 2012, అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం జరుపబడింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపు కుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వాషింగ్టన్ లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 62 మిలియన్లకు పైగా బాలికలకు విద్య అందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా 5 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు, అదే వయస్సు గల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా, నలుగురిలో బాలికల్లో ఒకరికి 18 ఏళ్ళకంటే ముందుగానే వివాహం జరుగుతోంది. 2016, అక్టోబరు 11న, ఐక్యరాజ్యసమితి వుమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మా వాట్సన్, బలవంతపు బాల్య వివాహాలను అంతం చేయాలని ప్రపంచ దేశాలను, కుటుంబాలను కోరింది. చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిల పట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా... అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవు తున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాప్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం... చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తేలింది.

బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగు తున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణ మించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్భై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యాత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు.

బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక... "బేటీ బచావో బేటీ పడావో" స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవు తున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు.

సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచు కోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసు కోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేదింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి





ఇల్లంద ఊర చెరువు మరమ్మతు పనులకు శంకుస్థాపన..

రైతులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలి.. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఊర చెరువు కట్ట మరమ్మతు, అభివృద్ధి పనుల కు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగ రాజు శనివారం శంకుస్థాపన చేశారు. రూ.41.85 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ పనుల ద్వారా చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టి, చెరువు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, చెరువులు గ్రామీణ ప్రాంతాల వ్యవసాయానికి ఎంతో కీలకమని, వాటి సంరక్షణతో రైతులకు సాగునీటి అవస రాలు తీరడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు కూడా దోహదపడుతుందని తెలిపారు. చెరువు కట్ట మరమ్మతు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చెరువు అభివృద్ధి పనుల వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ముఖ్యంగా సాగునీటి కాలువల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిం చాలని, అవసరమైన సమన్వయంతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, ఇతర సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్య తనిస్తూ రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. ఇల్లంద గ్రామ చెరువు కట్ట మరమ్మతు పనులు పూర్తయితే చెరువు సంరక్షణకు, సాగునీటి నిర్వహణకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోశాల వెంకన్న, మాజీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారా యణ, ఐనవోలు దేవస్థానం చైర్మెన్ ప్రభాకర్ గౌడ్,ఇల్లంద మార్కెట్ చైర్మెన్ నరకుడు వెంకటయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పావని యకాంతం, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు ఈగ దామోదర్, ఇల్లంద గ్రామ శాఖ అధ్యక్షులు ఎద్దు రాజేంద్రప్ర సాద్, మండల బ్లాక్ అధ్యక్ష రాలు సునీత గౌడ్,సీనియర్ నాయకులు సాయి కుమార్, స్వామి, బుచ్చిమల్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మంథని పాత బస్టాండ్ ఏరియాలో ఘనంగా ఏడు వారాల వ్రతం..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని పాత బస్టాండ్ ఏరియాలో గల స్వర్గీయ వేముల రాజయ్య, కుమారుడు వేముల సురేందర్ సరిత దంపతుల నివాసంలో శనివారం మంథని అయ్యప్ప దేవాలయం ప్రధాన అర్చకులు ఎన్ నాగేశ్వరరావు శర్మ పర్యవేక్షణలో వెంకటేశ్వర స్వామి ఏడు వారాల రథం ప్రత్యేక పూజ కార్యక్రమం ఘనంగా జరిపించారు ఈ సందర్భంగా నిర్వాహకులు వేముల సరిత సురేందర్, మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే ఏడుకొండలస్వామి ఏడు వారాలు ప్రతి శనివారం చేస్తూ చివరిగా ఏడో వారం వ్రతం స్వామివారిని ప్రత్యేక బంతిపూలతో అలంకరణ ఏడు రకాల నైవేద్యాలు స్వామివారికి నైవేద్యంగా సమర్పించి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి వండిన అన్న ప్రసాదాని బందు బంధుమిత్రులు కు పెట్టడం జరిగింది ఇలా స్వామివారికి వ్రతాలు చేయడం ద్వారా మాకు ఎంతో ఆనందం



కలిగింది కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ఆ ఏడుకొండలస్వామి ఆశీస్సులు అనుగ్రహం అందరిపై ఉండాలని స్వామిని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాం ఈ కార్యక్రమంలో వారి బంధువులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి మున్సిపాలిటీలో పెన్షన్ దరఖాస్తులపై ఇంటింటి క్షేత్రస్థాయి తనిఖీలు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతన పెన్షన్ దరఖాస్తుల పరిశీలనలో భాగంగా శనివారం డీఆర్‌డీఓ ఏ రఘువరన్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహించారు ఈ సందర్భంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారి వివరాలు అర్హతలు మరియు సంబంధిత సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పెన్షన్ పథకాల అమలులో పారదర్శకతను పాటించేలా ఈ తనిఖీలు చేపట్టారు.. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు ఫీల్డ్ వెరిఫికేషన్ అధికారులు పాల్గొని తమకు కేటాయించిన ప్రాంతాల్లో దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంథని ప్రఖండ సమావేశం..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని శ్రీఅయ్యప్ప దేవాలయం ముందు గల హనుమాన్ దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్, బజరంగ్ దళ్ జిల్లా కన్వినర్ సంపత్ యాదవ్ పాల్గొన్నారు.

ఈసమావేశంలో రానున్న దుర్గాష్టమి నవరాత్రి ఉత్సవాలలో భజరంగ్ దళ్ ఆయుధ పూజ కార్యక్రమాలు చేయాలి బజరంగ్ దళ్ సమితిలు ఏర్పాటు చేయడం.విశ్వహిందు పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంథని గాంధీ చౌక్ లో ఏర్పాటు చేస్తున్న దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించడమైనది. ఈ సందర్భంగా తేది.12.10.26 సోమవారం రోజున సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసామవేశంలో దుర్గాష్టమి దసరా పండుగకు సంబంధించిన కార్యక్రమాలపై నిర్ణయం తీసుకోవడం



జరుగుతుందని తెలియపరిచారు. కావున భక్తులు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మంథని ప్రఖండ పెద్దపల్లి జిల్లా వారికి సహకరించగలరు ఈ కార్యక్రమంలో నాయకులు యువ కార్యకర్తలు పాల్గొన్నారు

యూనియన్ ఎన్నికల్లో విజయం.. మంథని డిపో వద్ద సంబరాలు

రాజకీయ పార్టీలకు అనుకూలం కాదు.. వ్యతిరేకం కాదు: తెలంగాణ మజ్దూర్ యూనియన్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథనిలో ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో రాష్ట్ర, రీజియన్ స్థాయిలో గుర్తింపు సాధించిన ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు మంథని డిపో గేటు వద్ద విజయోత్సవాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ మంథని డిపో కార్యదర్శి కేకే రెడ్డి మాట్లాడుతూ, తమ యూనియన్‌ను టీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా కొందరు నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుకూలం కాదని, వ్యతిరేకం కూడా కాదని స్పష్టం చేశారు. స్వతంత్రంగా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించామని, యూనియన్‌పై తప్పుడు ప్రచారం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి గంధం రమేష్,



తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు శేఖర్, ఏ. రమేష్, ఐలయ్య, సత్యం, మునీర్, దేవేందర్, లక్ష్మణ్‌తో పాటు గ్యారేజీ కార్మికులు కృష్ణ, శ్రీనివాస్, మెకానిక్ విజయ్, సలీం, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్గాసాగర్ పెద్ద చెరువు మరమ్మత్తుకు 8 లక్షల 90 వేలు మంజూరు : కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం లోని మెట్‌పల్లి మండలం జగ్గా సాగర్ గ్రామంలోని చెరువు తూము కాలువల మరమ్మత్తు కోసం 8 లక్షల 90 వేల రూపాయలు నీటిపారుదల శాఖ ద్వారా మంజూర య్యాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వా డి కృష్ణారావు తెలిపారు. ఈ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర భారీ మధ్యతర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమడ ఉత్తంకుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు



కోరుట్ల ఎమ్మెల్యే కృషి అభినందనీయం..

బిఆర్ఎస్ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిహొహొఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శనివారంహొపొట్ట దశలో ఉన్న వరి పంట సాగుకు రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ఎస్ఆర్ఎస్పి నీటి విడుదలకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విన్నవించగా కోరుట్ల నియోజకవర్గతో పాటు జగిత్యాల జిల్లాకు 2000వేల క్యూసెక్కుల నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో నియోజవర్గ నీటి విడుదలకు ఎమ్మెల్యే డా.సంజయ్ చేసిన కృషి పట్ల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్ తెలిపారు.



గురువిందగింజ తన నలుపెరుగదు



పాలు పోసి, పెంచి పోషించినంత మాత్రాన విషనర్పం కాటేయకుండా ఉంటుందా? డబ్బులు పెట్టి, పెంచి పోషించినంత మాత్రాన యూట్యూబ్ జర్నలిజం తిరగబడకుండా ఉంటుందా? ఇప్పుడు అదే జరుగుతున్నది తెలంగాణలో. నాడు పీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి స్వయంగా విషం నింపి, పెంచి పోషించిన యూట్యూబ్ జర్నలిజం ఈ రోజు ఆయనపైనే విషం కక్కుతున్నది. తన చేతుల మీదుగా పెరిగిన యూట్యూబర్స్ తన మీదనే తిరగబడుతుంటే ఆయన తట్టుకోలేకపోతున్నారు. అసహనంతో అసెంబ్లీలో ఊగిపోతున్నారు. నాడు కన్నూ మిన్నూ కానరాక తాను చేసిన వికృత క్రీడలను మరిచి, తనదాకా వచ్చేసరికి నేడు 'అధ్యక్షా..' అంటూ ఆవేదన చెందుతుండటం హాస్యాస్పదం.

యూట్యూబ్ జర్నలిజం, సోషల్ మీడియా జర్నలిస్టుల వల్ల లాభమో, నష్టమో చర్చించేముందు అసలు దాన్ని పెంచిందెవరు? పోషించిందెవరు? అనేది తెలంగాణ సమాజం చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలంగాణ ఏర్పడిన కొత్తలో మన రాష్ట్రంలో యూట్యూబ్‌లు, రేవంత్ చెప్పే ట్యూబ్‌లు అసలున్నాయా? తన రాజకీయ లబ్ధి కోసం తెలంగాణ సమాజంలో ఈ సోషల్ విషాన్ని నింపిందెవరు? కనుగోలు వంటి టీంలను కొనుగోలు చేసిందెవరు? వాక్ స్వాతంత్ర్యం పేరిట, ప్రతిపక్షం పేరిట తెలంగాణ సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, ఆయన కుటుంబంపై విషం కక్కిందెవరు? మార్నింగ్ న్యూస్ పేరిట మాన, మర్యాదలు మరిచి బూతు పురాణం, తిట్ల దండకంతో రెచ్చిపోయిన యూట్యూబ్ జర్నలిస్టులకు అండగా నిలిచిందెవరు? రాజ్యాంగం వారికేవో ప్రత్యేక హక్కులు కల్పించినట్టు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నోటికి వచ్చింది వాగుతుంటే పక్కనే ఉండి సహకరించిందెవరు? బొడ్డు కోసి ఇష్టం వచ్చినట్టు పేర్లు పెడుతుంటే నవ్వులు చిందించిందెవరు? అంతవరకు ఎందుకు ప్రతిపక్ష హోదాలో ఉన్నానన్న సొయిని మరిచి మాజీ మంత్రి కేటీఆర్ తనయుడిపై మీరు బాడీ షేమింగ్ చేయలేదా? ఇప్పుడు మీదాకా వచ్చేసరికి ఆ నొప్పి తెలుస్తున్నదా? అయినా జర్నలిస్టుల పేరిట కొందరు అప్పుడు వికృతానందం పొందితే.. నేడు మీ ప్రజాపాలనలో కష్టాలు పడలేక మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలే తిడుతున్నారు. అంతే తప్ప జర్నలిస్టులు మిమ్మల్ని దూషించడం లేదు. మీ తప్పులను ఎత్తిచూపుతున్నారంతే. అంతమాత్రాన యూట్యూబ్ జర్నలిస్టుల తోడ్కలు తీస్తారా? బట్టలిప్పించి రోడ్డుపై పరిగెత్తిస్తారా? ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మెయిన్ స్ట్రీమ్ మీడియాను గుప్పెట్లో పెట్టుకున్నది. రేవంత్ పాద ధూళిని చూసి పరవశించిపోతున్న పచ్చ మీడియా.. వాస్తవాలను వక్రీకరిస్తున్నది. నిజాలను బయటకు రానివ్వడం లేదు.

సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లెలో మాజీ సర్పంచ్ ఒకరు సీఎం సోదరుల పేర్లు రాసి ఆత్మహత్యకు పాల్పడితే.. అతిపెద్ద సర్కులేటెడ్ డైలీ అని చెప్పుకొనే ఓ పేపర్ ఆ వార్తను జిల్లా ఎడిషన్‌లోని రెండో పేజీలో ప్రచురించింది. అది కూడా సీఎం సోదరుల పేర్లు రాకుండా జాగ్రత్త పడి మరీ. అదే కొండారెడ్డిపల్లెలో మహిళా జర్నలిస్టులపై సీఎం సోదరుడు కొండల్‌రెడ్డి దుశ్శాసన పర్వానికి దిగితే సీఎం ఆస్థాన మీడియా ఆ వార్తను కనీసం కవర్ చేయలేదు. కొన్ని పచ్చ పత్రికలైతే వాళ్లసలు జర్నలిస్టులే కాదని ప్రచారం చేశాయి. జర్నలిస్టులు కాకపోయినంత మాత్రాన వారిపై దాడులకు దిగుతారా? కొండారెడ్డిపల్లిలో 100 శాతం రుణమాఫీ జరిగి ఉంటే వాళ్లను కాంగ్రెస్ నాయకులే సాదరంగా ఆహ్వానించి ప్రజలతోనే నిజాలు చెప్పించవచ్చు కదా? దాడులకు తెగపడటం ఎందుకు? నిజాలను పచ్చ పత్రికలు, రేవంత్ రెడ్డి ఆస్థాన మీడియా సమాధి చేస్తున్న ప్రస్తుత తరుణంలో యూట్యూబ్, సోషల్ మీడియా జర్నలిజం వాస్తవాలను ప్రజలకు కండ్లకు కట్టేలా చూపుతున్నది. ఆ వాస్తవాలను జీర్ణించుకోలేకనే సీఎం రేవంత్‌రెడ్డి నేడు యూట్యూబర్స్‌ను క్రిమినల్స్ అని కించపరుస్తున్నారు. మహిళా జర్నలిస్టుల అరెస్టు సందర్భంగా అసెంబ్లీలో జరిగిన చర్చ వేళ ఓ వైపు నీతులు చెప్తూనే మరోవైపు రేవంత్‌రెడ్డి జర్నలిస్టులను బట్టలిప్పదీసి కొడతానని చెప్పడం ఆయన అహంకార ధోరణికి నిదర్శనం.

మహిళలపై చర్చ జరుగుతున్న సోయి మరిచి రేవంత్‌రెడ్డి మాట్లాడగా.. అతని సోదరుడు గతంలోనే తన రౌడీ మూకలతో ద్రౌపది వస్త్రాపహరణాన్ని చేసి చూపించారు. అసెంబ్లీలో ఇప్పుడు రేవంత్ రెడ్డి నీతులు చెప్తున్నారు. రెండు రోజుల ముందే కొత్తగా నియామకాలు అందుకున్న ఉద్యోగుల ఎదుట మాజీ సీఎం కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను మరిచిపోయినట్టున్నారు. అంతకుముందు స్కూల్ పిల్లల ఎదుట కూడా సుభాషితాలు పలికారు. నీతులు వల్లించే ముందు రేవంత్‌రెడ్డి తాను నీతిగా ఉండాలి. ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఆయన బుద్ధి తెచ్చుకోవాలి. ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటే నాకైతే గురువింద గింజనే గుర్తుకు వస్తున్నది.

రోజూ ఒక్క గ్లాస్ బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగండి..

బూడిద గుమ్మడికాయలను సహజంగానే చాలా మంది దిష్టి తీసేందుకు లేదా దిష్టి తగలకుండా ఉండేందుకు ఇంటి ప్రధాన ద్వారం వద్ద కడుతుంటారు. బూడిద గుమ్మడికాయ అంటే చాలా మందికి దిష్టి తీయడమే ముందుగా గుర్తుకు వస్తుంది. కానీ ఆయుర్వేద ప్రకారం చూస్తే బూడిద గుమ్మడికాయ మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. బూడిద గుమ్మడికాయలతో కొందరు కూరలు చేసుకుని తింటారు. ఇంకా కొందరు తీపి పదార్థాలను కూడా తయారు చేస్తుంటారు. అయితే బూడిద గుమ్మడికాయలను తినడం ఇష్టం లేని వారు దీంతో జ్యూస్ తయారు చేసి కూడా రోజూ తాగవచ్చు. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ జ్యూస్ ఎన్నో వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని రోజూ తప్పనిసరిగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..: బూడిద గుమ్మడియ జ్యూస్‌ను తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో నీరు అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల ఈ జ్యూస్‌ను సేవిస్తే జీర్ణాశయంలో ద్రవాల సమతుల్యత పెరుగుతుంది. పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్‌లో ఆల్కలైన్ గుణాలు ఉంటాయి. దీని వల్ల జీర్ణాశయంలో ఆమ్లాలు అధికంగా ఉత్పత్తి అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అల్సర్లు తగ్గిపోతాయి. ఈ జ్యూస్ జీర్ణాశయంపై చల్లని ప్రభావాన్ని చూపిస్తుంది. దీని వల్ల జీర్ణాశయం గోడలు ఆరోగ్యంగా ఉంటాయి. కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది.

బరువు నియంత్రణలో..: బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల ఈ జ్యూస్‌ను సేవిస్తుంటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహారంపై నియంత్రణ ఉంటుంది. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. ఈ జ్యూస్‌ను తాగుతుంటే శరీర మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది.

బూడిద గుమ్మడికాయ జ్యూస్‌లో నీరు అధికంగా ఉండడం వల్ల దీన్ని తాగితే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. శరీరం సహజసిద్ధంగా డిటాక్స్ అవుతుంది.

గుండె జబ్బులు, క్యాన్సర్ రావు..: బూడిద గుమ్మడికాయల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళన తగ్గేందుకు దోహదపడతాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చూస్తాయి. తరచూ ఈ జ్యూస్‌ను తాగుతుండడం వల్ల మూడ్ మంచిగా మారుతుంది. హ్యాప్పీగా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి కూడా పెరుగుతాయి. బూడిద గుమ్మడికాయల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే ఈ జ్యూస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బూడిద గుమ్మడికాయల్లో ఉండే హైడ్రేటింగ్ గుణాలు చర్మాన్ని తేమగా ఉంచుతాయి. చర్మం కాంతివంతంగా మారేలా చేస్తాయి. ఇలా బూడిద గుమ్మడికాయలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటి జ్యూస్‌ను రోజూ తాగడం మరిచిపోకండి.



నలుపు రంగు క్యారెట్లను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? అసలు వీటిని దూరం పెట్టకండి..!

క్యారెట్లు.. ఈ పేరు చెప్పగానే సహజంగానే చాలా మందికి నారింజ రంగులో ఉండే క్యారెట్లే గుర్తుకు వస్తాయి. కానీ క్యారెట్లలోనూ అనేక వెరైటీలు ఉంటాయి. ముఖ్యంగా మనకు నలుపు రంగులో ఉండే క్యారెట్లు కూడా లభిస్తున్నాయి.

ఈ క్యారెట్లలోనూ పోషకాలు అధికంగానే ఉంటాయి. వీటి రంగు కారణంగా ఈ క్యారెట్లను తినేందుకు చాలా మంది అంతగా ఇష్టపడరు. కానీ పోషక విలువలు మాత్రం సాధారణ క్యారెట్ కన్నా నల్ల రంగు క్యారెట్లోనే అధికంగా ఉంటాయి. నలుపు రంగు క్యారెట్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నలుపు రంగు క్యారెట్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకుంటుంది.

రోగ నిరోధక శక్తికి..: నలుపు రంగు క్యారెట్లలో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మాన్ని, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ సమస్యలు లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ క్యారెట్లలో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం సమస్య నుంచి బయట పడవచ్చు.

నలుపు రంగు క్యారెట్లలో పొటాషియం ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

మలబద్దకం సమస్యకు..: నలుపు రంగు క్యారెట్లలో ఉండే ఫైబర్ సుఖ విరేచనం అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ క్యారెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో ఉండే ఆంథో సయనిన్స్ గుండె జబ్బులు, స్ట్రోక్స్ రాకుండా రక్షిస్తాయి. ఈ క్యారెట్లలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఈ క్యారెట్లను తినడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. ఈ క్యారెట్లలో ఉండే ఫైబర్ షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు నలుపు రంగు క్యారెట్లను తింటుంటే షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.


మెదడు పనితీరుకు..: ఈ క్యారెట్లను తింటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. మెదడు ఆరోగ్యానికి నలుపు రంగు క్యారెట్లు ఎంతో మేలు చేస్తాయి. వీటిన తింటే మెదడు యాక్టివ్ గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. బద్దకం పోతుంది. నలుపు రంగు క్యారెట్ల ద్వారా ప్రయోజనాలు పొందాలంటే వీటిని నేరుగా పచ్చిగానే తినాల్సి ఉంటుంది. దీంతో పోషకాలు కూడా అధికంగా లభిస్తాయి. ఈ క్యారెట్లతోనూ కూరలు చేసుకోవచ్చు. ఇలా నలుపు రంగు క్యారెట్ల వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

పిల్లలకు సమస్యాత్మకం అడినాయిడైటిస్..



ముక్కు వెనక, గొంతు పైభాగంలో ఉండే అడినాయిడ్స్ కణజాలంలో వాపు రావడాన్ని అడినాయిడైటిస్ అంటారు. పిల్లల్లో ఇది చాలా సాధారణం. ఇది గురక, నోటినుంచి శ్వాస, మాటిమాటికి చెవి ఇన్ఫెక్షన్లు, వినికిడి తగ్గడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పెదవులు పగలడం, ముక్కుకారడం, నోటినుంచి దుర్వాసన లాంటి సమస్యలకు దారితీస్తుంది. ఇన్ఫెక్షన్, అలర్జీ, పొట్టలో ఆమ్లం పైకి తన్నుకు రావడం వల్ల వచ్చే మంట మొదలైన వాటివల్ల అడినాయిడ్ కణజాలంలో ఇన్‌ఫ్లమేషన్‌తో అడినాయిడైటిస్ వస్తుంది. ఇది పిల్లలకు రెండేండ్ల వయసు ఉన్నప్పుడు ఏర్పడి 8 ఏండ్లు వచ్చేసరికి పరిమాణం తగ్గిపోతుంది. అయితే, అడినాయిడ్స్ ఎక్కువ కాలంపాటు వాచిపోయి ఉంటే మాత్రం సమస్యాత్మకం అవుతాయి. ముప్పు ఎవరికి?: సీసాపాలు తాగే పిల్లలు. పడుకున్న భంగిమలో తల్లిపాలు తాగేవారు. ముక్కు లేదా గొంతు దగ్గర ఇన్ఫెక్షన్ ఉన్నవాళ్లు. ఏదైనా అలర్జీతో బాధపడే పిల్లలు. సైడ్ ఎఫెక్ట్స్ ఏంటి? ముక్కుకారడం. మాటిమాటికి చెవి ఇన్ఫెక్షన్లు. వినికిడి శక్తి తగ్గుతుంది. నోరు ఎండిపోతుంది. పండ్ల నిర్మాణం దెబ్బతింటుంది. ముక్కుతో మాట్లాడినట్టు ఉంటుంది. సన్నని ముక్కు, పైపెదవి చిన్నగా ఉండటం, అంగిలి ఇరుకుగా ఉండటం, ఇరుకుగా-పొడవుగా ఉండే అంగిలి, దంతాలు గజిబిజిగా ఉండే అడినాయిడ్ ఫేసీస్ సమస్య. చికిత్స ఎలా?: అడినాయిడ్స్‌ను నిర్ధారణ చేయడానికి డాక్టర్లు పిల్లల ముక్కు, చెవులు, నోరు, గొంతు పరీక్షిస్తారు. లక్షణాలు తీవ్రంగా ఉంటే మాత్రం అడినాయిడ్స్ వాపు, శ్వాసనాళంలో ఆటంకాలను పరిశీలించడానికి ఎక్స్ రే పరీక్ష కూడా సూచించే అవకాశం ఉంది. చాలావరకు పిల్లలకు 8 ఏండ్లు వచ్చేసరికి అడినాయిడ్స్ వాటంతట అవే తగ్గిపోతాయి. పరిశుభ్రంగా ఉంటూ, ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకుంటేనే ఇది సాధ్యమవుతుంది. సమస్య లక్షణాలు మితంగా ఉంటే మామూలు చికిత్స సరిపోతుంది. ఒకవేళ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉంటే గనుక డాక్టర్లు యాంటిబయోటిక్స్ ఇస్తారు. అడినాయిడ్స్ పరిమాణం తగ్గడానికి ముక్కు స్ప్రేలు ఉపయోగించాల్సి ఉంటుంది. అయినా సమస్య తగ్గకపోతే వైద్యులు అడినాయిడెక్టమీ అనే సర్జరీ సిఫారసు చేస్తారు.

వెల్లుల్లి ఎక్కువైతే..



వెల్లుల్లితో దక్కే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో అని తెలుసు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. అయితే, మితం తప్పితే అమృతమైనా విషమే అన్నట్టు.. వెల్లుల్లిని కూడా మితంగానే వాడుకోవాలి. లేకుంటే ఆరోగ్యంపై దుష్ప్రభావాలు పడతాయి.

జీర్ణ సమస్యలు: వెల్లుల్లిలో ఫ్రక్టాన్స్ అనే మూలకాలు ఉంటాయి. ఇవి కొంతమందికి అరగవు. దీంతో వెల్లుల్లిని ఎక్కువగా తీసుకుంటే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి లాంటి సమస్యలు తలెత్తుతాయి.

పొట్ట సమస్యలు ఉన్నవాళ్లను ఇవి మరింత ఇబ్బందిపెడతాయి. అంతేకాకుండా పొట్టలో ఆమ్లం పైకి రావడం (యాసిడ్ రిఫ్లక్స్) వల్ల గుండెలోమంటగా అనిపిస్తుంది.

పరిష్కారం: వెల్లుల్లిని అవసరమైనంత మేరకే తినాలి. పచ్చిగా తినేకంటే ఉడికించి తీసుకోవడం మంచిది.

రక్తం పలుచన: రక్తాన్ని పలుచన చేసే లక్షణాల గని వెల్లుల్లి. అలా ఇది గుండె కవాటాల ఆరోగ్యానికి మేలుచేస్తుంది. మోతాదు మించితే మాత్రం.. రక్తస్రావానికి కారణమవుతుంది. వార్‌ఫారిన్, యాస్పిరిన్ లాంటి రక్తం పలుచన చేసే మందులు తీసుకునేవారికి ఇది మరింత చేటు చేస్తుంది. అలానే ఏదైనా సర్జరీకి సిద్ధమవుతున్న వారికి కూడా మంచిది కాదు.

పరిష్కారం: రక్తం పలుచన చేసే మందులు వాడుతున్నా, సర్జరీకి వెళ్తున్నా వైద్యుల సలహా మేరకే వెల్లుల్లిని తినాలి.

దుర్వాసన (హెలిటోసిస్): వెల్లుల్లి వాడకంతో వచ్చే సాధారణమైన సమస్య నోటి దుర్వాసన. ఇది తిన్న తర్వాత కూడా చాలాసేపు ఉంటుంది. వెల్లుల్లిలో సల్ఫర్ మూలకాలు ఉంటాయి. జీర్ణం కాగానే ఇవి విడుదల అవుతాయి. అలా గాఢమైన వాసనకు దారితీస్తుంది. ఇది కొన్నిసార్లు ఇతరులకు అసౌకర్యంగా పరిణమిస్తుంది.

పరిష్కారం: వెల్లుల్లి తిన్న తర్వాత చక్కెర లేని చూయింగ్ గమ్ తినడం, నీళ్లు తాగడం, పార్స్‌లీ నమలడం చేయాలి.

ఇవి నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. బ్రష్ చేసుకోవడం, మౌత్‌వాష్ వాడటం కూడా ఫలితాన్ని ఇస్తాయి.

అలర్జీలు

అతికొద్ది మంది మాత్రం వెల్లుల్లి అలర్జీ కలిగి ఉంటారు. చర్మంపై ఓ మోస్తరు దద్దుర్లు, శ్వాస తీసుకోవడం కష్టం కావడం, గొంతు వాపు లాంటివి ఈ అలర్జీల్లో ప్రధానంగా ఉంటాయి. ఉల్లిపాయలతో అలర్జీ ఉంటే గనుక వెల్లుల్లితో కూడా ఉన్నట్టే అని గుర్తుంచుకోవాలి.

పరిష్కారం: వెల్లుల్లి తిన్న వెంటనే ఏదైనా అలర్జీని గమనిస్తే తినడం ఆపేయాలి. వైద్య సహాయం తీసుకోవాలి.

చర్మం మంట, బొబ్బలు: చర్మానికి పచ్చి వెల్లుల్లిని నేరుగా అప్లయి చేస్తే మంటగా అనిపిస్తుంది. బొబ్బలెక్కుతుంది. గాఢమైన సల్ఫర్ మూలకాల వల్ల ఇలా జరుగుతుంది. ఫంగల్ ఇన్ఫెక్షన్ల చికిత్సలో వెల్లుల్లిని వాడతారు. కాకపోతే మోతాదు మించి మాత్రం వాడకూడదు. ఇలా చేస్తే బొబ్బలు, ఎర్రబడటం, మంట లాంటివి తలెత్తుతాయి.

పరిష్కారం: చర్మానికి వెల్లుల్లిని అప్లయి చేయాలనుకుంటే, దాన్ని ఏదైనా తైలంతో కలిపి చేయాలి. నేరుగా చేయకూడదు. ఒకవేళ ఇరిటేషన్ అనిపిస్తే, ఆ ప్రదేశాన్ని నీళ్లతో కడిగేసుకోవాలి. డాక్టర్‌ను సంప్రదించాలి.

ఆర్టీసీలో ఏఐటీయూసీ విజయం.. ఎర్రజెండాపై కార్మికుల నమ్మకానికి నిదర్శనం..

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసి) గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర స్థాయి గుర్తింపు సంఘంగా చారిత్రాత్మక విజయం సాధించడం పట్ల సీపీఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.?ఈ విజయోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని హనుమ కొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏఐటియుసి, ఆర్టీసీ నాయకుల సమక్షంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్మికులు, నాయకులు కేక్ కటి చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఆర్టీసీ ఎన్నికల్లో లభించిన ఈ అపార విజయం కేవలం ఒక యూనియన్ విజయం కాదని, ఇది యావత్ ఆర్టీసీ కార్మికుల విజయం అని, ఎర్రజెండా, ఏఐటీయూసీ పోరాట పటిమపై కార్మికులకు ఉన్న అచంచల మైన విశ్వాసానికి ఈ తీర్పు ప్రత్యక్ష నిదర్శనం అని తెలిపారు. ఈ విజయం కోసం శ్రమించిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు, కార్యకర్తలకు, అలాగే కూటమిగా ఏర్పడి మద్దతు తెలిపిన ఎన్ఎంయూ, టిఎంయూ తదితర కార్మిక సంఘాల నాయకులకు హృదయపూర్వక అభినం దనలు." అని తెలిపారు. ఇటీవల ముగిసిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలతో పాటు, ఇప్పుడు రాష్ట్రంలో అతిపెద్ద రవాణా సంస్థ అయిన ఆర్టీసీ ఎన్నికల్లోనూ ఏఐటీయూ సీ అనుబంధ సంఘాలు విజయం సాధించడం గర్వ కారణమని ఆయన పేర్కొన్నా రు. ఆర్టీసీ కార్మికుల న్యాయ బద్ధమైన డిమాండ్ల సాధనకు, ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తిస్థాయి అమలుకు, కార్మికుల సంక్షేమానికి సిపిఐ నిరంతరం అండగా ఉంటుం దని, అసెంబ్లీ లోపల, వెలుపల కార్మికుల గొంతుకగా నిలుస్తుం దని స్పష్టం చేశారు.?ఈ వేదు కల్లో సీపీఐ జిల్లా కార్య దర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్ష పతి,మద్దెల ఎల్లేష్, ఏఐటి యుసి జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, జిల్లా నాయకులు బత్తిని సదానందం, కొట్టేపాక రవి, మాలోతు శంకర్ నాయక్, దర్మూల రామమూర్తి, గుంటి రాజేందర్, యాకయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సల్మాన్ కృషి మరువలేనిది..

సల్మాన్ ఆశయాలు,..ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలి : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మహాదేవపూర్ ప్రత్యక్ష సాక్షి కిషన్

మహదేవ్‌పూర్ గ్రామాబివృద్ధికి మాజీ ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్ చేసిన కృషి మరువలేనిదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహదేవ్ పూర్ లో మాజీ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ స్మారకార్థంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సల్మాన్‌ఖాన్ ఈనాడు మన మధ్యలో లేకపోవడం బాధాకరమని, ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తామని ఏనాడు ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాటలు చెప్పడం కాదు చేయడం ముఖ్యమని అనేక విషయాల్లో గొప్ప సందేశం ఇచ్చాడని గుర్తు చేశారు. ఈనాడు సర్పంచ్‌లకు ఉపసర్పంచ్‌లకు అనేక బేధాభిప్రాయాలు ఉంటున్న తరుణంలో మహదేవ్‌పూర్ సర్పంచ్ నిర్ణయానికి ఉపసర్పంచ్‌గా సల్మాన్ కట్టుబడి పనిచేశారని ఆయన అన్నారు. నమ్మకం, ధైర్యం, ఉత్సాహం సల్మాన్‌లో కన్పించేదన్నారు. సల్మాన్‌ఖాన్ స్మారకంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ మంథని, మహదేవ్‌పూర్ క్రీడాకారులకు ఉపయోగపడాలన్నారు.

ఈ ప్రాంత మట్టి బిడ్డలు ఏ అవకాశం వచ్చినా ఏమీ తీసిపోరని, త్రోబాల్‌లో పలిమెల మండలానికి చెందిన మట్టిబిడ్డ బంగారు పతకం సాధించిందన్నారు. ఎంతో మంది ప్రతిభ ఉన్న క్రీడాకారులు ప్రోత్సాహం లేక అవకాశాలు రాక ఆగిపోతున్నారని ఆయన వాపోయారు. ఈ ప్రాంతంలో చదువులు, క్రీడలకు ప్రోత్సాహం అంతగా లేదని అన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ క్రీడలు, చదువులకు అన్ని రంగాలకు ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. సల్మాన్‌ఖాన్ స్మారకంగా నిర్వహించే ఈ పోటీలు ఈ ఏడాది కాకుండా ప్రతి సంవత్సరం నిర్వహించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని, అలాగే తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. గ్రామీణ క్రీడల ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను చాటి రాష్ట్ర దేశ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా నిర్వాహకులు బందు, ప్రాంత ప్రీతి లేకుండా చూడాలని, ఒకప్పుడు మంథనిలో ఇలాంటి పరిస్థితులే ఉండేవని, కానీ తాము బందు ప్రాంత ప్రీతికి వ్యతిరేకమని, వాటిని చేధిస్తూ గొప్పగా క్రీడలు నిర్వహించామని గుర్తు చేశారు. ఈ క్రీడలను గ్రామీణ క్రీడాకారులు క్రీడావైపుణ్యానికి ఉపయోగించుకుని గొప్ప క్రీడాకారులుగా ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు.

ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్



పూలను పూజిస్తూ.. ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి, ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సా హాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే తొమ్మిది రోజుల పూల పండుగను పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతిలోని ప్రతి పువ్వులో అందాన్ని, ప్రతి జీవిలో జీవన సౌందర్యాన్ని దర్శించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఎంపీ పేర్కొన్నారు. ప్రకృతి ఒడిలో విరబూసే తీరొక్క పూలను సేకరించి,అందంగా బతుకమ్మ లను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటలతో మహిళలు జరుపుకునే ఈ పండుగ తెలంగాణ అస్తిత్వా నికి, మన సంస్కృతీ వైభవానికి నిలు వెత్తు నిదర్శనమని అన్నారు.

బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, కుటుంబ బంధాలకు, ప్రకృతి తో మనకున్న విడదీయలేని అనుబంధానికి ప్రతీక అని తెలిపారు. తరతరాలుగా వస్తున్న ఈ అద్భుతమైన సంప్రదాయాన్ని కాపాడు కుంటూ, భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలు ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి కుటుంబంలో సంతోషాన్ని, ప్రతి హృదయం లో కొత్త ఆశలను నింపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. పల్లెలు, పట్టణాలు పూల పరిమళా లతో, సంప్రదాయ గీతాలతో కళకళలాడాలని, మహిళలం దరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

అక్రమ అరెస్టులు చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..

కాంగ్రెస్ సీనియర్ నేత..డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓట్ చోరీకి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, మమతా బెనర్జీ, అభిజిత్ దీప్కేతో పాటు కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలను అరెస్టు చేయ డాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తీవ్రంగా ఖండించా రు. మోదీ చెర నుండి రాజ్యాం గాన్ని కాపాడాలని కోరారు. విమానాల్లోనే నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం, ఢిల్లీకి వెళ్లే రైళ్లను నిలిపివే యడం, మెట్రో సేవలకు ఆటంకం కలిగించడం, రవాణా వ్యవస్థను స్తంభింప జేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమే నని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. అరెస్టులతో, రవాణా వ్యవస్థను స్తంభింప జేసి, పోలీసు బలగాలను తుపాకులతో ప్రజలపైకి పంపి ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని డాక్టర్ రామకృష్ణ తీవ్రంగా ఖండిం చారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని, ఇలాంటి చర్యలకు పాల్పడి నంత మాత్రాన ప్రజల పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలు, దేశ ప్రజలు ఓటు హక్కుల పరిరక్షణ కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్ని అరెస్టులు చేసినా, రైళ్లు, మెట్రోలను నిలిపివేసినా ఉ ద్యమం మరింత ఉధృత మవుతుందని, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.మోదీ, అమిత్ షా.. అరెస్టులతో ప్రజలను భయపెట్టలేరు. పోలీసు బలగాలను తుపాకులతో ప్రజలపైకి పంపడం, రవాణా వ్యవస్థను స్తంభింపజేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. 'మోదీ హటావో.. దేశ్ కో బచావో' నినాదంతో ప్రజాస్వా మ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలు, దేశ ప్రజలు తమ పోరాటాన్ని కొనసాగిస్తారు" అని డాక్టర్ రామకృష్ణ హెచ్చరించారు.

నేటి నుండి ఘనంగా ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలు..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున ఈనెల 11 ఆదివారం నుండి శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈనెల 11 ఆదివారం నుండి అక్టోబర్ 20 మంగళవారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహించబడతాయి. ప్రారంభం రోజున అమ్మవారి ఆలయంలో ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన, పుణ్యా వాచనము, 7 గంటల 45 నిమిషములకు కలశ స్థాపన, 9 గంటలకు నాద బ్రహ్మ సప్తాహ దీక్ష, 17వ తేదీ శనివారం రాత్రి 9 గంటలకు చక్రిభజన, 18 వ తేది ఆదివారం రోజున గోపాల కాలువలు నిర్వహిస్తారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో కోలాటంతో ఊరేగింపు కొనసాగుతుంది. రాత్రి 9 గంటలకు భజన, లలిత, దుర్గా జననము, పవళింపు సేవ, ఆశీర్వచనము కార్యక్రమములు నిర్వహిస్తారు. అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ దేవతా స్వరూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు జరపడం ఒక సాంప్రదాయం. ఆధ్యాత్మికత భావమును మానవులు పెంపొందించుకోవడానికి ఈ నవరాత్రి ఉత్సవాలు ఎంతో దోహదం చేస్తాయి.

మానవత్వం నుండి దివ్యత్వానికి చేరుకోవడమే ఆధ్యాత్మికము. ఇది మానవ హృదయాన్ని వికసింపజేస్తుంది. అలాగే ఈ నవరాత్రుల్లో దీక్ష చేపట్టిన వారికి అమ్మవారు సచ్చిదానందాన్ని ప్రసాదిస్తుంది. ఈ సమయంలో మనసు నిగ్రహించుకొని దృష్టిని అంతర్ముఖం చేస్తే మనిషి ఆత్మ జ్ఞాన సంపన్నుడిగా మారుతాడని శాస్త్రాల్లో చెప్పబడింది. కోరికలతో నిండిన మనసే దుఃఖానికి కారణం. అలాగే అజ్ఞానానికి మూలం దాని నుండి బయటపడడానికి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని మనసారా కొలిస్తే మానవులు ఆత్మ జ్ఞానాన్ని సంపాదించుకోగలుగుతారు. మొదటి రోజు శ్రీ దుర్గా దేవి అలంకరణ, 2వ రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ, 3వరోజు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ, 4వ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణ, 5వ రోజు శ్రీ కాత్యాయని దేవి అలంకరణ, 6వ శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ, 7వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణ, 8వ రోజు మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవి అలంకరణ, 9వ రోజు దుర్గాష్టమి విజయ దశమి రోజున శ్రీ మహిషాసుర మర్దిని దేవి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణ లతో అలంకరించి పూజిస్తారు.

మంథని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నవరాత్రి వైభవం

మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నవరాత్రుల్లో ముత్తైదువలు అమ్మవారికి ఓడినించుకోవడం వల్ల ఎంతో శుభం కలుగుతుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. నవరాత్రి ఉ త్సవాల్లోని దసరా పండుగ చివరి రోజున అమ్మవారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తారు. ప్రతి వాడలోను ఉట్టి కట్టి ఉట్టిని పగలగొడతారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు ఎక్కాహం (నిరంతర) సామూహిక భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. అలాగే తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్ కోరారు.

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటీయూసీ విజయ విజయ ఢంకా..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఆర్టీసీ ఎన్నికల్లో అక్టోబర్ 9 తారీకున జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఆరు డిపోలలో ఆరింటికి ఆరులో ఏఐటీయూసీ యూనియన్ ఘన విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో భారీ మెజారిటీతో ఆర్టీసీ ఉద్యోగులు ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ ను గెలిపించడం ద్వారా కార్మికుల సంఘటిత శక్తిని మరొకసారి నిరూపించి తిరగ రాశారని.ఆర్టీసీ ఎన్నికలలో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ కూటమిని ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు. చీరలు, శారలు, మందులు, విందులు ఓటుకు నోట్లు ఇచ్చారు కార్మికులు ఐ ఎన్ టి యు సి ని మాత్రం పట్టించుకోలేదు.

ప్రధాన డిమాండ్లు అయిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం పెండింగ్లో ఉన్న డిఏలు, పే కమిషన్, రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిల చెల్లింపు,కొత్త రిక్రూట్మెంట్, పనిభారం తగ్గింపు ప్రధాన డిమాండ్ల సాధనకు ఎంప్లాయిస్ యూనియన్ కట్టుబడి ఉ ందనితెలియజేస్తున్నామనిఆర్టీసీ ఉద్యోగులకు, కఠోరమైన దీక్షతో



యూనియన్ ను గెలిపించిన సంఘం నాయకులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్తులో మీ హక్కుల సాధన కొరకు మీరు ఐక్యంగ ఉద్యమించాలని,మీ పోరాటాలకు ఏఐటీయూసీ సింగరేణి విభాగం సంఘీభావ మద్దతుతో పాటు ఆర్థిక హార్థిక సహకారాన్ని అందిస్తుందని మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

పండగ పూట విషాదం..

రెండు ఆటోలు ఢీకొని వేములవాడ యువకుడు మృతి

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక బ్రిడ్జి వద్ద రెండు ఆటోలు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో వేములవాడ పట్టణానికి చెందిన నాగుల శేఖర్ అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది..?

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com